# 8- అల్లాహ్ పై నమ్మకం

﴿ وَمَنْ يَتَوَكَّلْ عَلَى اللَّهِ فَهُوَ حَسْبُهُ ﴾ سورة الطلاق :٣

**అల్లాహ్‌ను నమ్ముకున్నవారికి ఆయనే (అల్లాహ్ యే) చాలు (65: తలాఖ్: 3).**

﴿ وَعَلَى اللَّهِ فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُونَ ﴾ سورة التغابن: ١٣

**మరియు విశ్వాసులు అల్లాహ్ పైనే ఆధారపడాలి. (64: తగాబున్: 13).**

عن ابن عباس رَضِيَ اللَّهُ عَنْهُمَا عن النبي ﷺ قال: **عُرِضَتْ عَلَيَّ الْأُمَمُ فَرَأَيْتُ النَّبِيَّ وَمَعَهُ الرُّهَيْطُ وَالنَّبِيَّ وَمَعَهُ الرَّجُلُ وَالرَّجُلَانِ وَالنَّبِيَّ لَيْسَ مَعَهُ أَحَدٌ إِذْ رُفِعَ لِي سَوَادٌ عَظِيمٌ فَظَنَنْتُ أَنَّهُمْ أُمَّتِي فَقِيلَ لِي هَذَا مُوسَى صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ وَقَوْمُهُ وَلَكِنْ انْظُرْ إِلَى الْأُفُقِ فَنَظَرْتُ فَإِذَا سَوَادٌ عَظِيمٌ فَقِيلَ لِي انْظُرْ إِلَى الْأُفُقِ الْآخَرِ فَإِذَا سَوَادٌ عَظِيمٌ فَقِيلَ لِي هَذِهِ أُمَّتُكَ وَمَعَهُمْ سَبْعُونَ أَلْفًا يَدْخُلُونَ الْجَنَّةَ بِغَيْرِ حِسَابٍ وَلَا عَذَابٍ ثُمَّ نَهَضَ فَدَخَلَ مَنْزِلَهُ فَخَاضَ النَّاسُ فِي أُولَئِكَ الَّذِينَ يَدْخُلُونَ الْجَنَّةَ بِغَيْرِ حِسَابٍ وَلَا عَذَابٍ فَقَالَ بَعْضُهُمْ فَلَعَلَّهُمْ الَّذِينَ صَحِبُوا رَسُولَ اللَّهِ ﷺ وَقَالَ بَعْضُهُمْ فَلَعَلَّهُمْ الَّذِينَ وُلِدُوا فِي الْإِسْلَامِ وَلَمْ يُشْرِكُوا بِاللَّهِ وَذَكَرُوا أَشْيَاءَ فَخَرَجَ عَلَيْهِمْ رَسُولُ اللَّهِ ﷺ فَقَالَ مَا الَّذِي تَخُوضُونَ فِيهِ فَأَخْبَرُوهُ فَقَالَ هُمْ الَّذِينَ لَا يَرْقُونَ وَلَا يَسْتَرْقُونَ وَلَا يَتَطَيَّرُونَ وَعَلَى رَبِّهِمْ يَتَوَكَّلُونَ** [متفق عليه]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారని, ఇబ్నె అబ్బాస్ రజియ-ల్లాహు అన్హుమా ఉల్లేఖించారుః **"నాకు వివిధ అనుచర సమాజాలను చూపించడం జరిగింది. నేను ఒక ప్రవక్తను చూశాను. ఆయనతో ఆయన చిన్న అనుచర సంఘముంది. మరొక ప్రవక్తతో ఒకరిద్దరే ఉన్నారు. అసలు ఒక్క మనిషి కూడా తమ వెనుక లేని ప్రవక్తనూ చూశాను. ఆ తర్వాత ఒక పెద్ద జన సమూహం ఏర్పడింది. అది నా అనుచర సమాజం కావచ్చని భావించాను. కాని ఆ సమూహం మూసా**

**అలైహిస్సలాం మరియు ఆయన అనుచర సమాజమని నాకు తెలియజేయబడింది. మళ్ళీ బ్రహ్మాండమైన జన సమూహం చూశాను. ఇది నీ అనుచర సమాజమే. వీరిలో 70వేల మంది ఏలాంటి విచారణ, శిక్ష లేకుండా స్వర్గంలో ప్రవేశిస్తారని తెలుప బడింది."** ప్రవక్త ﷺ ఈ మాట చెప్పిన తరువాత లేచి ఇంట్లోకెళ్ళారు. అక్కడున్న అనుచరులు ఆ డెబ్బై వేల మంది ఎవరు కావచ్చున్న ఆలోచనల్లో పడ్డారు. కొందరు 'ఇస్లాంలోనే జన్మించి ఏ మాత్రం అల్లాహ్ తో సాటి కల్పించనివారు' కావచ్చునని అన్నారు. మరెన్నో విషయాలు అనుకుంటున్న సందర్భంలో ప్రవక్త ﷺ వారి ముందుకు వచ్చారు. అనుచరులు అనుకున్న విషయాలు ప్రవక్త ﷺ కు తెలిపారు. అప్పుడు ప్రవక్త ﷺ ఇలా చెప్పారుః **"వారు మంత్రాలు చేయండని ఎవరిని అడగబోరు. కాల్పులు, వాతలతో చికిత్స చేయించుకోరు. దుశ్శకునాలను పాటించరు. వారు తమ ప్రభువును మాత్రమే నమ్ముకొని (ఏ కష్టమొచ్చినా) ఆయన మీదే ఆధారపడతారు"**. (బుఖారి, ముస్లిం).

**విశేషాలుః**

1- 'తవక్కుల్' (అల్లాహ్ పై నమ్మకం) స్థానం ఎంత గొప్పదో తెలిసింది. ఇది అన్ని రకాల ఆరాధనలలోకెల్లా గొప్పది.

2- వాస్తవంగా దాన్ని పొందుటయే విచారణ లేకుండా స్వర్గ ప్రవేశానికి కారణమగును.